క్లుప్తంగా

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మోతీనగర్: మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు అల్లాపూర్ విద్యుత్ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం 11 కేవీ పద్మావతి నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జేకే పాయింట్ హోటల్, రాణాప్రతాప్‌నగర్ దగ్గర, ఆర్‌కే. సొసైటీలోని థామస్ స్కూల్ వద్ద, శివబస్తీ ప్రాంతం, కేకే నగర్, దర్గా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బాలయ్య మృతి బీఆర్‌ఎస్‌కు తీరనిలోటు



మోతీనగర్: బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, దివంగత పందిరి బాలయ్య మృతి పార్టీకి తీరని లోటని బీఆర్‌ఎస్ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల సత్యం గంగపుత్ర అన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 22న బాలయ్య మృతి చెందాడు. బుధవారం అల్లాపూర్ డివిజన్ వి. రామారావు నగర్‌లో జరిగిన బాలయ్య దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుభాష్ రెడ్డి, అచ్చయ్య, శివయ్య, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

అనాథలు, అభాగ్యులకు రగ్గుల పంపిణీ



ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న వారికి దుప్పట్లు, రగ్గులు అందజేస్తున్న ప్రవీణ్‌కుమార్

మోతీనగర్: అనాథలను, అభాగ్యులను ఆదుకోవడంలోనే తృప్తి లభిస్తుందని ధరిత్రి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అన్నారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై చలికి వణుకుతూ నిద్రిస్తున్న ఎందరో అనాథలు, అభాగ్యులకు రగ్గులు, దుప్పట్లు, పండ్లు, ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. బోరబండ, మోతీనగర్, ఎర్రగడ్డ, అమీర్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి, బాలానగర్, మూసాపేట, కూకట్‌పల్లితో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో అందజేశారు. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో నరసింహ, ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, కేతన్, వైష్ణవి, రాధాకృష్ణ, సురేష్, ఆంజనేయులు, రాంచందర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి



మూసాపేట: కై త్లాపూర్‌లో మహర్ విజయ దివాస్ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి మాల మహానాడు ఆధ్వర్యంలో బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ, బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో భూక్యా శంకర్, వీరన్న, కిషన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్కీ'లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కోల్‌కతా బృందం

రాయదుర్గం: 'ఎస్కీ' క్యాంపస్‌ను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ కోల్‌కతా అధికారులు బుధవారం సందర్శించారు. 'ఎస్కీ' డైరెక్టర్ రామేశ్వరరావుతో సమావేశమయ్యారు, అనంతరం క్యాంపస్‌లోని ఎస్‌పీజీఎస్ కళాశాల ఏర్పాటు, నిర్వహించే కోర్సులు, ఎస్కీలో ఏడాది పొడవునా నిర్వహించే శిక్షణా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం కాలేజ్ ప్రాంగణంలో 3 నెలల్లో నిర్మించిన సెంచరీ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు అంతర్జాతీయ సమావేశాలు జరిగాయని డైరెక్టర్ రామేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చీఫ్ లక్ష్మీకాంతారావు, అమర్‌నాథ్, రాజారావు, డాక్టర్ జగన్‌మోహన్ రెడ్డి, ఎస్కీ, ఎస్‌పీజీఎస్ కళాశాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నూతనోత్సాహం

పూలతో అలంకరించిన వివేకానంద నగర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయం



అయ్యప్ప స్వామికి లక్ష పుష్పార్చన



లక్ష పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, నాయకులు





ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు



భక్తులతో కిటకిటలాడుతున్న పీఆర్ నగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు



అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగంకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. 2024 సంవత్సరానికి బై బై అంటూ 2025 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. కేరింతల మధ్య కేక్ కట్ చేశారు. పోలీసులు ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహించి వేడుకలు సజావుగా జరిగేలా బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను ఆయా పార్టీల నాయకులు, ప్రజలు బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయా డివిజన్లలోని ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద భక్తులకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

– కూకట్‌పల్లి



సీఎం రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్



పర్వత్‌నగర్‌లోని పర్వతవర్ధిని శివాలయంలో అమ్మవారు



పీఏసీ చైర్మన్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్, నాయకులు



ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు



కూకట్‌పల్లిలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న సాక్షి ఏసీఓ వేణుగోపాల్, పేపర్ వెండర్స్ తదితరులు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



రాజేశ్వరి వృద్ధాశ్రమంలో నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐస్‌క్రీమ్ వెంకటరెడ్డి యెక్కంటి



భరత్‌నగర్‌లోని హరిహర క్షేత్రంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



నూతన సంవత్సర వేడుకల్లో వివేకానందనగర్ కాలనీ వాసులు



బాలానగర్‌లో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న బండి రమేష్, కాంగ్రెస్ కార్యకర్తలు

వివేకానంద స్ఫూర్తి యాత్ర

కేపీహెచ్‌బీకాలనీ: విశ్వ మానవతా సంస్థ ప్రతినిధి శ్రీనివాస చౌదరి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వివేకానంద స్ఫూర్తి యాత్ర ప్రారంభించారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఖైరతాబాద్, నెక్లెస్‌రోడ్డు, ట్యాంక్‌బండ్, దోమలగూడ, నాంపల్లి వరకు ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మొక్కలు పెంచటం, ప్రకృతిని కాపాడటం, ప్లాస్టిక్ నిర్మూలించటం, సంస్కారవంతమైన విద్య గురించి అవగాహన కల్పించారు. యువజన దినోత్సవం నాటికి గ్రామ గ్రామానికి వివేకానంద చైతన్య స్ఫూర్తిని నింపే లక్ష్యంతో ఈ సైకిల్ యాత్ర సాగుతుందన్నారు. విశ్వ మానవతా సంస్థ, ఇతర సేవా సంస్థలు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలు ఐక్యంగా నిర్వహించే యాత్ర పలు ప్రాంతాల్లో విద్యార్థులకు స్ఫూర్తి సమావేశాలు, సందేశాలు ఇస్తూ ముందుకు సాగింది.



యాత్రలో పాల్గొన్న విశ్వ మానవతా సంస్థ ప్రతినిధి శ్రీనివాస చౌదరి తదితరులు

ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ వైద్యనాథ్‌కు ప్రభుత్వ సేవా పతకం



మూసాపేట: పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పతకాలను ప్రకటించింది. కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎం. వైద్యనాథ్‌కు సేవా పతకాన్ని ప్రభుత్వం ప్రకటించింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 35 సంవత్సరాలుగా కానిస్టేబుల్ స్థాయి నుంచి సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సేవా పతకం ప్రకటించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. త్వరలో ఉన్నతాధికారుల చేతుల మీదుగా అందుకోనున్నట్లు తెలిపారు.

జేఎన్‌టీయూహెచ్ జేఏసీ కేలండర్ ఆవిష్కరణ



జేఏసీ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ ప్రాంగణంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద జేఏసీ రాష్ట్ర, యూనివర్సిటీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం కేక్ కట్ చేసి కేలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల భిక్షపతి, వైస్ చైర్మన్ అంబటి తేజ, ప్రెసిడెంట్ బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, జేఎన్‌టీయూ అధ్యక్షులు ఆదిమల్ల పవన్‌కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కె. దిలీప్, ఉపాధ్యక్షులు సుకుమార్ రెడ్డి, తేజ తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో మహేశ్వరి, చందేరి శారీ ఫెస్టివల్

- ఈనెల 14వ తేదీ వరకు కొనసాగింపు
- ఉదయం 10గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అందుబాటులో

మాదాపూర్: మృగనయిని మధ్యప్రదేశ్ హ్యాండ్‌లూమ్స్ ఎగ్జిబిషన్, సేల్‌ను బుధవారం నిర్వాహకులతో కలసి ప్రారంభించారు. ఈనెల 14వ తేదీ వరకు ప్రదర్శన అందుబాటులో ఉంటుంది. ప్రత్యేక డిజైన్‌లతో కూడిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. బ్లాక్‌ప్రింట్, బెడ్‌కవర్స్, చందేరీ, మహేశ్వరీ, కొన సిల్క్, కెమికల్ ప్రింట్ తదితర చీరలు ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. కొనుగోలుపై 20శాతం రాయితీ ఇస్తున్నట్టు తెలిపారు.



ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఆర్ట్‌గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మి తదితరులు

నందకిశోరుని కనవే..

మాదాపూర్: నూతన సంవత్సరం సందర్భంగా శిల్పారామం కిటకిటలాడింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్య దర్శకులు కళారత్న కేవీ. సత్యనారాయణ శిష్యబృందం అమెరికాకు చెందిన చదలవాడ శ్రీలహ్యాందవి, చదలవాడ శ్రీదవరాలి ,లోహిత చలసాని, అక్షర, వర్షశృతి, శివాత్మిక, జ్యోతిలు కూచిపూడి నృత్యప్రదర్శనతో సందర్శకులను అలరించారు. శ్రీ గణపతిని సేవించరాదే, నంద కిశోరుడు, సత్య శ్రీకృష్ణ ప్రణయ గాథ, మోహినీ భస్మాసుర నృత్యరూపకం సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే సంధ్యారాజు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు.



శిల్పారామంలో సందర్శకుల సందడి



చిత్తారమ్మ జాతరకు ఏర్పాట్లు ముమ్మరం

- జాతర విజయవంతానికి వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం
- ఆలయానికి 50 సంవత్సరాల చరిత్ర
- పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు
- 17 నుంచి 25 వరకు వేడుకలు



చిత్తారమ్మ జాతరకు తరలివచ్చిన జనసందోహం(ఫైల్)



సుభాష్‌నగర్: గాజులరామారంలో వెలిసిన చిత్తారమ్మ దేవి జాతరకు ఆలయం ముస్తాబవుతోంది. ఈ నెల 17 నుంచి 25 వరకు జరుగనున్న అమ్మవారి జాతరకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్, కార్యదర్శి బాలరాజు ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందించారు. ఆలయం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంవత్సరం చిత్తారమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలు మహా ఘనంగా నిర్వహించనున్నారు. ఈనెల 17న జరుగనున్న ప్రధాన జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది.

పెరగనున్న భక్తుల సంఖ్య

చిత్తారమ్మ దేవి ఆలయం స్థాపించి 50 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా స్వర్ణోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. ఆ మేరకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. నగరంలోనే కాకుండా ఇతర జిల్లాలలో కూడా అమ్మవారి జాతర పోస్టర్లను పెద్ద ఎత్తున అతికించి ప్రచారం చేశారు. ఈ సంవత్సరం భక్తులు గతంలో కంటే అధిక సంఖ్యలో రానున్నట్లు ఆలయ కమిటీ అంచనా వేస్తోంది. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలీస్ భద్రత, వైద్యం, మంచినీరు, పరిశుభ్రత, ట్రాఫిక్, విద్యుత్, మరుగుదొడ్లు వంటి సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నారు.



జాతర విశేషాలు

ఈ నెల 17 నుంచి ప్రారంభమయ్యే చిత్తారమ్మదేవి జాతర 25 వరకు కొనసాగనుంది. 17న గణపతి పూజ, పుణ్యా వచనం, పంచగవ్య ప్రాసన, అగ్ని ప్రతిష్ఠ, 18న గవ్యాంత పూజలు, మూల మంత్ర జపం, చండీ హోమం , గాజులరామారం గ్రామం నుంచి ఆలయం వరకు పూలఘటం ఊరేగింపు. 19న ప్రధాన జాతర ఉదయం 3 గంటలకు అమ్మవారికి అభిషేకం, 4 గంటలకు విజయ దర్శనం, తలంబ్రాలతో ఒడి బియ్యం, అమ్మవారి పూజలు, బోనాలు, సాయంత్రం గాజులరామారం గ్రామం నుంచి పోతరాజుల విన్యాసాల మధ్య చిత్తారమ్మ దేవి ఊరేగింపు, 20న రంగం దివ్యవాణి, 21, 22, 23, 24 తేదీల్లో కుంకుమార్చన, 25న అన్నదానంతో జాతర ముగియనుంది.